తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
ఆదివారం
06 జూలై 2025
Follow :

# కాంట్రాక్టర్ల గురించే మాట్లాడాను

**చంద్రబాబు కోవర్టులని వాళ్లనే అన్నాను..**
**నాయకులను గురించి ఎక్కడా మాట్లాడలేదు..**
**నా వీడియో చూసి మాట్లాడండి..**
**నా మాటలను వక్రీకరిస్తే సహించేది లేదు..**
**విపక్ష నేతలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వార్నింగ్**



**జడ్చర్ల, జులై 5 (జనం సాక్షి):** బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోవర్ట్ లు తెలంగాణలో ఉన్నారని తాను చేసిన వాఖ్యలు కేవలం కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాత్రమే తాను చెప్పానని, నాయకులను గురించి తాను ఎలాంటి కామెంట్స్ చేయలేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంగా తనకు సంబంధించిన వీడియోను చూడకుండానే కొందరు విపక్ష నేతలు తాను నాయకుల ఉద్దేశించి కోవర్టులంటూ మాట్లాడానని తప్పుడు ప్రచారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి సంబంధించి నటువంటి వ్యక్తులు కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారని, వారు ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెద్ద రోడ్డు కాంట్రాక్టర్లు, హైదరాబాదులో దందాలు చేస్తున్నారని వారిని టైట్ చేస్తే వారే వెళ్లి చంద్రబాబునాయుడి కాళ్లు పట్టుకొని బనకచర్ల ప్రాజెక్టు ఆపుతారని మాత్రమే తాను చెప్పానని, ఇంకా కూడా తాను ఏ నాయకుడు గురించి మాట్లాడలేదని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి చెప్పారు. మీడియాకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తో సహా కొంతమంది విపక్ష నాయకులు తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ చంద్రబాబు నాయుడు కోవర్ట్ అని తాను సీఎం రేవంత్ రెడ్డిని పరోక్షంగా వ్యాఖ్యానించినట్లు చెప్పడం పట్ల ఆయన ఆక్షేపణ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి టిడిపి నుంచి వచ్చిన కారణంగా చంద్రబాబు నాయుడు కోవర్ట్ అయితే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూడా టిడిపి నుంచి వచ్చారనే విషయాన్ని గుర్తు గుర్తుపెట్టుకోవాలని మరి ఆయనను కూడా చంద్రబాబు నాయుడు కోవర్టుగా పరిగణించాలా అని ప్రశ్నించారు. ఈ విషయంగా తాను చేసిన వీడియోను చూసి ఆ తర్వాతే దాని గురించి మాట్లాడాలని తన వీడియోను చూడకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన హితవు చెప్పారు. తాను కేవలం కాంట్రాక్టర్ల గురించే మాట్లాడానని చంద్రబాబు కోవర్టులని వాళ్లని మాత్రమే అన్నానని నాయకుల గురించి ఎక్కడ మాట్లాడలేదని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాదంలో సీఎంను లాగకండి అని ఆయన కోరారు. వీడియోను చూడకుండా తప్పుడు వ్యాఖ్యానాలను చేస్తే సహించేదే లేదని హెచ్చరించారు.

# గాధిర్యాల్ గ్రామం అడవిలో పులి సంచారం

**భయంతో రైతన్నల దిగులు**

**ఫారెస్ట్ అధికారులుపులినిపట్టుకొని బంధించండి : రైతు కే.శ్రీనివాసులు**



**మహమ్మదాబాద్ జూలై 5 (జనంసాక్షి ) :** మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామం అడవిలో గత నాలుగు రోజులుగా పొలాల చుట్టుపక్కల పులి తిరుగుతున్నట్టు రైతులు గమనించారు.శనివారం ఉదయం 6.గంటల సమయానికి స్మశానంవాటిక ప్రాంగణంలో పులిని చూసిన రైతులు భయానికి గురయ్యారు.గత నాలుగు రోజునుంచి అడవిలో పులి కనబడడంతో రైతులు తమపొలానికి వెళ్లాలంటే భయపడుతున్నారు.నిత్యం వందలాది మంది తిరిగే ప్రాంగణంకావడంతో,మేకలపై పశువులపై తమపై పులి వచ్చిఎప్పుడు దాడి చేస్తుందని భయంతో ప్రాణాలు గుప్పెట్ల పెట్టుకొని వెళ్తున్నామని,రైతు కె.శ్రీనివాసులు తెలియజేశారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి పులిని వెంబడే బంధించాలని చుట్టుపక్కల ఉన్న పొలాల రైతులు అన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనాడు లక్ష్య విద్యార్థులు



**మక్తల్, జూలై 05 (జనంసాక్షి) :** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనాడు లక్ష్య విద్యార్థులు ఎంపికైనట్లు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు మక్తల్ మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థులు 5 మంది ఎంపికైనట్లు తెలిపారు. మా విద్యార్థులకు నిరంతరం ఈనాడు లక్ష అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ద్వారా శిక్షణ ఇస్తున్న జగదీష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో పాల్గొని పథకాలు సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.వెంకట్రామన్, అరుణాచలం మురుగనాథంలకు గీతం గౌరవ డాక్టరేట్లు

**ఈ నెల 19న గీతం 16వ స్నాతకోత్సవంలో ప్రదానం**






**పటాన్చెరువు జూలై 5(జనం సాక్షి) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 19న నిర్వహించిన 16వ స్నాతకోత్సవంలో ఇద్దరు ప్రముఖులను గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి, సత్కరించనుంది. కల్పక్కంలోని ఇందిరా గాంధీ అణు పరిశోధనా సంస్థ పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, ప్రపంచవ్యాప్తంగా 'ప్యాడ్ మ్యాన్'గా పేరొందిన ప్రముఖ సామాజిక వ్యవస్థాపకుడు, ఆవిష్కర్త శ్రీ అరుణాచలం మురుగనాథంలను గీతం సత్కరించనుంది. శాస్త్ర, సాంకేతిక, ఆవిష్కరణ, సామాజిక పరివర్తనకు వారి అద్భుతమైన కృషిని గుర్తిస్తూ ఈ గౌరవ డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. ప్రఖ్యాత అణు భౌతిక శాస్త్రవేత్త, ఒక వస్తువు లేదా పదార్థాన్ని పాడుచేయకుండా, దాని గురించి సమాచారాన్ని సేకరించే ప్రక్రియ (నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్)లో నిపుణుడు డాక్టర్ బి.వెంకట్రామన్, భారతదేశ అణు, వ్యూహాత్మక సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి మూడు దశాబ్దాలకు పైగా తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన మార్గదర్శక కృషి అణుశక్తి, అంతరిక్షం, రక్షణ, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ వంటి కీలక రంగాలకు ప్రయోజనం చేకూర్చింది. ఆయన అనేక జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. తమిళనాడుకు చెందిన సామాజిక సంస్కర్త శ్రీ అరుణాచలం మురుగనాథం, తక్కువ ధరకే శానిటరీ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కనుగొనడం ద్వారా గ్రామీణ భారతదేశంలో %ఎవఅర్‌తీబుశ్రీ% పరిశుభ్రతలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఆయన అట్టడుగు స్థాయి ఆవిష్కరణ దేశవ్యాప్తంగా మహిళలకు సాధికారత కల్పించడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2014లో టైమ్ మ్యాగజైన్ వంద మంది అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో అరుణాచలం పేరును చేర్చగా, 2016లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది.

# కాంట్రాక్టర్ మంకుపట్టు.. తిరగబడ్డ రైతులు



**టిప్పర్‌ను ఖాళీ చేసి తిప్పి పంపిన రైతులు**

**మాగనూర్( జనం సాక్షి) :** మాగ నూర్ మండల కేంద్రంలో ఇసుక రవాణా పై కాంట్రాక్టర్ రైతుల మధ్య పోరాటమే సాగుతున్నది.రాఘవ కన్స్ట్రస?న్ పైపుల తయారీ కోసం ఇసుక రవాణా కు ఉపక్రమించింది. అధి కూడా హైవే పైన ఉన్న మాగనూర్ వాగు నుంచే ఇసుక రవాణా చేయాలని ఆ కన్స్ట్రక్షన్ మంకు పట్టు తో ఉంది.గత వారం క్రితమే ఇసుక రవాణా కు ప్రయత్నించగా రైతులు అడ్డుకున్నారు.అయితే రెవిన్యూ పోలీసు అధికారులు మాగనూర్ వాగు నుంచే ఇసుక రవాణా చేసేలా ఒప్పించేందుకు రైతులతో సమావేశం నిర్వహించారు.అయితే ఇసుక రవాణా చేస్తే పంటలు ఎండి పోతాయని తాగునీటి సమస్య వస్తుందని ఇక్కడి నుంచి ఇసుక తరలించడానికి ఒప్పుకునే ప్రసక్తే లేదని రైతులు స్పష్టం చేశారు.ఒక వేళ అధికారులు ఇసుక రవాణాకు ప్రయత్నిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

దాంతో అధికారులు తగ్గారు. అయితే వారం రోజులు గమ్మునుండి శనివారం పోలీసులు అధికారులు ముందుండి టి ప్పర్లకు ఇసుక నింపే ప్రయత్నం చేశారు.విషయం తెలుసుకున్న రైతులు,గ్రామస్తులు దండు గా తరలి వచ్చి టిప్పర్ నుంచి ఇసుకను తొలగించి తిప్పి పంపించారు.తమ విన్నపాన్ని తమ సమస్యను కాదని అధికారుల అండతో ఇసుక తరలిస్తే సహించేది లేదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.ఇదంతా రాష్ట్ర కేబినెట్ లోని ఒక ప్రధానమైన మంత్రి అండతోనే జరుగుతున్నదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాణాలు ఫణంగా పెట్టీ అయినా ఇసుక రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అధికారులు దుస్సాహసం చేయకుండా ఇసుక రవాణా ను ఆపాలని కోరుతున్నారు.



## సరస్వతి పుత్రికకు బిగుల్ల బాబు ఆర్థిక సహాయం

**బెజ్జంకి,జూలై05,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 414 మార్కులు సాధించి మండలస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన కర్ర భూమిక అనే తల్లిదండ్రులు లేని విద్యార్థినికి 6500 రూపాయలు పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని వారి యొక్క క్లాస్ టీచర్ కవిత సమక్షంలో హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ బిగుల్లా బాబు అందించారు.గత 5 సంవత్సరాలుగా తల్లిదండ్రులు లేని విద్యార్థులకు సహాయం అందిస్తున్నారని తెలుసుకున్న ప్రిన్సిపాల్ సంగీత మాలోత్, ఉపాధ్యాయులు ఖలీదా శిరీస్,కవిత,జె.శ్రీనివాస్,రమేష్,కె. శ్రీనివాస్, బాలరాజు,ఎన్.శ్రీనివాస్,రామాంచ సంజీవ్,శారద,లక్ష్మీ తదితరులు డా.బాబు ఉదారతను ఎంతగానోను అభినందించారు.

## 5 గురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**అనారోగ్యంతో చికిత్సలు పొందిన బాధితులు 5 గురికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పంపిణీ చేశారు.దేవేంద్రుమ్మ కు 60 వెలు, మల్లేష్ కు 37వేల5 వందలు,శివలీలకు 18 వెలు, జాముున రాణికి 12 వెలు, సంతోషమ్మ కు 10 వేల 5వందల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నామాజీ మాట్లాడుతు ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందినందున వారికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,పాలమూరు ఎంపి డి కే అరుణ సహకారంతో మంజూరు అయ్యాయని తెలిపారు.పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన వారికి కి కృతజ్ఞ తలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,శ్రీనివాస్ ,పవాడి మహదేవ్,కుమారస్వామి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుత్రులు..!

**ప్రతిభాసుమాలు.. పల్లెటూరి పిల్లలు**

**త్రిబుల్ ఐటీ కి ఎంపికైన మునిపల్లి మండల విద్యార్థులు**


**రికార్డ్ స్థాయిలో సీట్లు సాధించిన గ్రామీణ విద్యార్థులు**

**అభినందించిన ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు**









**సంగారెడ్డి ప్రతినిధి, జులై 05( జనం సాక్షి) :** వారు మారుమూల గ్రామీణ పాంతం నుంచే వచ్చారు. వ్యవసాయ కూలీలు, సాధారణ కుటుంబాల్లో పుట్టారు. తల్లిదండ్రులు పేదలు.. కష్టపడి పిల్లలను చదివిస్తున్నారు. వీరు కన్నవారి కష్టాలకు తగ్గట్లుగా చదువుతున్నారు. ప్రతిభ చూపుతున్నారు. ఉపాధ్యాయుల కష్టానికి ఫలితం సాధించామని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం మునిపల్లి మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు. మండల కేంద్రమైన మునిపల్లి పాఠశాలలకు చెందిన హారిక, ఏర్పుల జస్వంత్, శివశంకర్ మండలంలోని అంతారం పాఠశాలకు చెందిన నవనీత, స్వప్న, లోనికలాన్ పాఠశాలకు చెందిన మేఘన, ఖమ్మం పల్లి పాఠశాలకు చెందిన సంజన, శ్రావణి, అశ్విని, ఉమయి హాని, సాధన కంకోల్ పాఠశాలకు చెందిన ఎం.శ్రీవాణి, టీ.నందిని ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు.

**మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

మండల కేంద్రమైన మునిపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన వై.శృతి వి.వర్షిత ఎం.వర్షిణి వి.వందన శ్రీ బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి భీమ్ సింగ్, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లిక ,అనంతరం పాఠశాల




ప్రధానోపాధ్యాయులు సాబెర్ అలీ , ఖమ్మంపల్లి ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మునిపల్లి ప్రధానోపాధ్యాయురాలు మాధవి, లోనికలాన్ ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు, పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి , సురేందర్ అభినందించారు.

## సమాచార కమిషనర్‌ను తొలగించండి

### రాష్ట్ర గవర్నర్ కు సామాజిక ఉద్యమకారుడు పిర్యాదు



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 5(జనంసాక్షి) :** తెలంగాణ సమాచార కమిషన్ లో సంపూర్తి సమాచారం ఇవ్వకుండా చట్టబద్ధంగా తీర్పు ఇవ్వని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కమిషనర్ ను సమాచార హక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం ఆ పదవి నుండి తొలగించాలని నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ శనివారం రాష్ట్ర గవర్నర్ కు రిజిస్టర్ పోస్టులో ఫిర్యాదు చేశారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సమాచార హక్కు చట్ట ప్రకారంగా తాను సమాచారం కోసం దరఖాస్తు చేసి నాలుగు సంవత్సరాల తర్వాత కూడా తనకు సరైన సంపూర్ణ, సంతృప్తికరమైన సమాచారం ఇప్పించకుండా ఏకపక్షంగా వ్యవహరించి, చట్టవిరుద్ధంగా సంబంధిత శాఖ వారు సమాచారం ఇవ్వకున్నా ఇచ్చినారని కమిషన్ తీర్పు ఇచ్చిందని వాపోయారు. సమాచారం కోసం నాలుగు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా, కమిషన్ సమాచారం ఇప్పించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్తగా సమాచార కమిషనర్ల నియామకాలు చేసినా దరఖాస్తుదారులకు లాభమేమి లేదని ఏకపక్షంగా కమిషన్ వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు సమాచార హక్కు చట్ట ప్రకారం ప్రధాన కమిషనర్ ను ఆ పదవి నుండి తొలగించాలని రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేశానని రాజశేఖర్ శర్మ తెలియజేశారు.

## ఎస్సై ఎస్ఎమ్ నవీద్‌ను అభినందించిన కాంగ్రెస్ నాయకులు




**కృష్ణ, (జనం సాక్షి) :** గద్వాల్ జోన్ 7 లో నిర్వహించిన సైన్స్ ఇన్వెస్టిగేషన్ (ఫారెనెక్స్) విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినందుకు కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్ ను కాంగ్రెస్ నాయకులు. కృష్ణ పోలీస్ స్టేషన్ లో ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గుడెబల్లూర్ కాంగ్రెస్ నాయకులు సోమ సంతోష్ , గుర్జాల్ సంతోష్ పాటిల్ , మండల యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ సర్ఫరాజ్ , సుదర్శన్ , బాబు, కృష్ణ పాల్గొన్నారు.

## పాముకాటుతో ఎద్దు మృతి



**మానవపాడు, జులై 05 (జనం సాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని.. అమరవాయి గ్రామానికి చెందిన మాల మునిస్వామి, ఆమని కుటుంబ సభ్యులకు చెందిన ఎద్దు రూ 80,000 విలువ గల ఎద్దు జులై 4 తేదీన శుక్రవారం తెల్లవారుజామున పాముకాటు కు గురి అయ్యి తమ ఎద్దు మృతి చెందినదని..ఎద్దు నోట్లో నూరుగు ఎక్కువగా ఉండడం గుర్తించడం జరిగిందని పాము కాటు తో అక్కడికక్కడే చనిపోవడం జరిగిందని బాధితులు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత రైతు మునిస్వామి మాట్లాడుతూ.. అప్పులు చేసి గత ఏడాది ఎద్దులను కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నామని.. ఇంతలోనే పాము కాటుకు తమ ఎద్దు చనిపోవడంతో తాము కోలుకోలేకపోతున్నామని.. ఇప్పటికే ఊర్లో అప్పులు ఎక్కువ ఉండడం మా జీవనం చాలా ఘోరంగా ఉందని.. వారి కన్నీరును చూసి అందరిని బాధించింది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ప్రభుత్వం ద్వారా నైనా, ఆర్థిక సాయం అందజేసి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే లక్షల్లో అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నామని వారు మీడియాకు తెలిపారు. ఈ విషయం ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా దాతలు తమ కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరుతున్నారు.

## 7న గద్వాలలో సీడ్ కంపెనీల,ఆర్గనైజర్ల అక్రమ షరతులపై రైతుల మహా ధర్నా

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల నడిగడ్డ,జులై 5 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైఎస్ విగ్రహం దగ్గర ఈనెల 7న సోమవారము ఉదయం 10 గంటలకు భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీడ్ కంపెనీల అక్రమ షరతులపై రైతుల మహా ధర్నా ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల ద్వారా విత్తన వ్యాపారం చేసి కోట్లు గడించిన విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు రైతులను మోసం చేస్తూన్నారని సీడ్ విత్తనాలు ఇచ్చే సమయంలో ఎలాంటి నిబంధనలు పెట్టని కంపెనీలు ఇప్పుడు ఎకరాకు ఒకటి,రెండు క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని చెప్పడం ,రైతులకు మోసం చేస్తున్నారనీ,ఇప్పటికే రైతులు లక్షలలో పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేసిన తర్వాత ఇలాంటి నిబంధనలు పెట్టడం రైతులకు తడి గుడ్డ తో గొంతు కోయడం లాంటిదనీ,నడిగడ్డలో ఈ రకంగా కంపెనీలు, ఆర్గనైజర్లు చేసిన మోసాలతో రైతులు అప్పుల పాలవుతున్నారనీ,సీడ్ కంపెనీల, ఆర్గనైజర్లపై వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని,బిజెపి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,మాజీ కౌన్సిలర్లు,పట్టణ నాయకులు,కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున వచ్చి ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి డికె.స్నిగ్ధా రెడ్డి హాజరుకానున్నారనీ టి.రామాంజనేయులు అన్నారు.

# రోడ్ల పాలవుతున్న చేర్యాల ఇంటి యజమానుల బతుకులు

## డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇండ్ల కూల్చివేతను ఆపాలి : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల (జనంసాక్షి) జూలై 05 :** జనగామ-సిద్దిపేట రాజీవ్ రహదారికి ఇరువైపులా చేర్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి సంబంధించిన అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో ఇండ్ల కూల్చివేతను వెంటనే ఆపివేసి ఒకే డ్రైనేజీ గుండా మురికి నీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావోద్వేగాల పునాదుల మీద నిర్మితమైన ఏ నిర్మాణమైన అభివృద్ధి పేరిట నేలమట్టం చేస్తూ సామాన్య ప్రజల కన్నీటికి కారణం అవుతుందని, ప్రభుత్వం ఒక మనిషి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, ఉండటానికి ఇల్లు సరిపోతుంది అంటారు కానీ ఇవన్నీ ఉండాలంటే బ్రతకడానికి, భవిష్యత్ పై భరోసాగా ఉండానికి ఉన్నదాంట్లో కలిగిన కాడికి రోడ్డుపై ఇండ్లు కట్టుకొని జీవనాధారం వెళ్లదీస్తుంటే రోడ్డు వెడల్పు పేరుతో వాటిని నామరూప లేకుండా చేసే ప్రక్రియ చేర్యాలలో మొదలైంది. చాలామంది ప్రజలు ఇంతకు మునుపే రోడ్ వెడల్పు పేరుతో ఇండ్లను, షాపులు పెట్టుకుని జీవిస్తున్న అనేకమంది రోడ్ పాలుచేసింది. ఇప్పుడు మరింత రోడ్డు వెడల్పు అదనపు డ్రైనేజీ పేరుతో మరోసారి రోడ్డు పక్కన ఉన్న ఇండ్లను, షాపులను నేలమట్టం




చేయడానికి యంత్రాంగం రెడీ అవుతుంది. చాలామంది ఇల్లు కోల్పోతున్న వారిలో స్తోమతను బట్టి తనకున్న దాంట్లో బ్రతకడానికి నిర్మించుకున్న ఇండ్లే, ఊర్లో ఉన్న ఎంతో కొంత భూములు, ఉండే ఇల్లులు, ఇంటి జాగలు అమ్మి చేర్యాల పట్టణంలో అయితే బ్రతకడానికి వీలుంటుందనే ఉద్దేశంతో ఇక్కడ ప్లాట్లు కొని నిర్మించుకున్నవే, కానీ ఇప్పుడు రోడ్డు వెడల్పు పేరుతో చాలామంది బ్రతుకులు రోడ్డు పాలవుతున్నాయి. ఇల్లు కోల్పోతున్న వారిలో ఎక్కువ శాతం మధ్యతరగతి కుటుంబీకులే, వీరిలో ఇల్లను లేదా షాప్స్ కట్టుకోవడానికి లక్షల్లో ఫైనాన్స్ తీసుకున్న వారే.. నేడు ఈ ఇళ్లను కూలగొట్టడంతో షాపుల నుండి ఆదాయం రాక ఫైనాన్స్ కట్టలేక వారి బ్రతుకులు ఎదారిగా మారే అవకాశం ఉంది. చేర్యాల పట్టణం అనేది జిల్లాల స్థాయికి రద్దీగా ఉండే ప్రాంతమేమి కాదు కానీ నేషనల్ హైవే అథారిటీ వారు ఏ ప్రాంతంలో చేయని విధంగా చేర్యాలలో మాత్రమే రోడ్డును మరింత వెడల్పుగా ఎందుకు చేస్తున్నారో తెలియక ప్రజల అయోమయ స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా చేర్యాల చుట్టుపక్కల పెద్ద పట్టణాలైనా జనగామ, సిద్దిపేట పట్టణాలలో ప్రస్తుతం చేర్యాలలో మెయిన్ రోడ్ ఎంత ఉందో దాదాపు అంతే ఉంది. ఇంతకు మునుపు రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టిన సమయంలో కూలగొట్టిన ఇళ్లను సరి చేసుకొని ఇప్పుడిప్పుడే మళ్లీ బ్రతుకుల్లో ఆశ చిగురుతున్న సమయం మళ్లీ ఉన్న ఇండ్లను, షాప్ లను రోడ్డు పాలు చేస్తుండడంతో రోడ్ కి ఇరువైపులా నివసిస్తున్న ప్రజల బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే జిల్లా కలెక్టర్, కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి అదనపు డ్రైనేజీ నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిరు వ్యాపారులు, ఇంటి యజమానులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# రక్తదానం యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

## జన్మదినం రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు హర్షణీయం




**సంగారెడ్డి, జులై 5 (జనం సాక్షి) :** రక్తదానం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సాహితీ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ,టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సాహితీ రాము గత కొన్ని సంవత్సరాలుగా తన జన్మదినం సందర్భంగా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం యువత స్ఫూర్తిగా తీసుకొని రక్తం దానం చేయాలని కోరారు. సాహితీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి అన్యూహ స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. సుమారు 75 మంది శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. యువత, మహిళలు, సామాన్యులు పెద్దఎత్తున ముందుకొచ్చారని అన్నారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, స్నేహితులు, స్థానిక యువత భాగస్వామ్యం తో విజయవంతం అయినట్లు తెలిపారు.

# వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుంది

## గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ,జులై 5 (జనం సాక్షి) :** పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. రెండు రోజులుగా నాగర్ కర్నూల్ జిల్లా లో జరిగిన జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో జిల్లా తరుపున పాల్గొని 12 పతకాలు సాధించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ శనివారము తన ఛాంబర్ లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు,సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే కాలానుగుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం పై పట్టు సాధించడానికి ప్రతి సంవత్సరం జరిగే పోలీస్ డ్యూటీ మీట్ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జోగులాంబ జోన్ స్థాయిలో నాగర్ కర్నూల్ లో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్ లో జిల్లా తరుపున పాల్గొని 12 పతకాలు సాధించడం పట్ల జిల్లా పోలీస్ వృత్తి పట్ల నైపుణ్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. జోనల్ స్థాయి లో పతకాలు సాధించిన వారికి రాష్ట్ర స్థాయిలో ఆ తర్వాత జాతీయ స్థాయిలో పోలీస్ డ్యూటీ మీట్ ఉంటుందని అందులో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లా కు మెడల్స్ సాధించాలని జిల్లా ఎస్పీ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి ఎస్పీ నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, శాంతి నగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి,పతకాలు సాధించిన సిబ్బంది పాల్గొన్నారు.




# వైభవోపేతంగా స్వామివారి కల్యాణోత్సవం

## కందాల వంశం అన్నదానం

**శివ్వంపేట జూలై 5 జనంసాక్షి :** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులో భక్తులకు స్వయంభూ గా దర్శనమిస్తున్న లక్ష్మీ నృసింహా స్వామి దేవాలయం లో లోకకల్యాణార్థం దేవస్థానం వారు ఆషాడమాసం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతినీ పురస్కరించుకొని, శనివారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణోత్సవం భక్తుల సమక్షంలో అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ తంతు కందాల రత్నమాచారి, కృష్ణమాచారి, శ్రీకాంత్ చారిల ఆధ్వర్యంలో అదేవిధంగా యాగ్నికులు సముద్రాల నరసింహచార్యుల పర్యవేక్షణలో జరిగాయి. స్వామివారి కల్యాణ తంతును తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనులకు కందాలవారి వంశం అన్నదానం చేసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ధనుంజయ శర్మ మాట్లాడుతూ ఈ యేడు సకాలంలో వర్షాలు కురిసి పంటలు సంవృద్ధిగా పండాలని, ప్రజలందరూ పిల్లాపాపలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ స్వామివారి కల్యాణం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, అర్చకులు నరసింహాచారి, విద్యాకర్ చారి, భరద్వాజ చారి, రామకృష్ణ చారి, సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నశంకరంపేట నూతన తహసీల్దార్‌గా మాలతి

**చిన్నశంకరంపేట, జూలై 06 (జనంసాక్షి ) :** చిన్న శంకరంపేట్ నూతన తహసిల్దారుగా మాలతి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా ధరిపల్లి నుంచి మాలతి బదిలీపై ఇక్కడకు వచ్చారు. రైతులురెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలని మండల ప్రజలకు ఆమె సూచించారు.





# రైతుల అభ్యున్నతిలో సహకార వ్యవస్థ కీలకం

## నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట జూలై 5 (జనంసాక్షి) :** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామ శివారులోని ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ శివంపేట కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార ధినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రైతులు, ఉపాధి కార్మికులు తదితరుల సంక్షేమానికి సహకార వ్యవస్థ కీలకంగా మారి వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అంతకుముందు పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి సహకార జెండా ఆవిష్కరణ చేసి, ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో రాజిరెడ్డి, ఎస్ఐ మధుకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి మొక్కలను నాటి సహకార భావనకు ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సీఈఓ మధుయాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు, నాయకులు నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వారాల గణేష్, సయ్యద్ దావూద్, యువ నాయకుడు సుధీర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కమల పూల్ సింగ్, బానోత్ రవి నాయక్ లతోపాటు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ప్రభుత్వ కార్యక్రమం

## బాధ్యులైన అధికారులపై ఫిర్యాదు చేస్తా

## జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల (జనంసాక్షి) జూలై 05 :** చేర్యాల పట్టణంలో గురువారం రోజు జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పత్రాల కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా నిర్వహించడం చాలా దురదృష్టకరమని ఎమ్మెల్యే లేకుండా కాంగ్రెస్ కార్యకర్తలతో వేదికను నింపి అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం తీవ్రంగా నిరసిస్తున్నాని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే లేకుండా జరగకూడదని అన్నారు. ప్రోటోకాల్ విరుద్ధంగా ఎంపీ వచ్చి చేయడం సరైన పద్ధతి కాదు. జిల్లా కలెక్టర్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధికారులు తక్కువ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎక్కువగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో చేశారని తెలిపారు. ఇందుకు కారణమైన అధికారులపై ఫిర్యాదు చేస్తాను అన్నారు.

# సిగాచి పరిశ్రమ మృతుల కుటుంబాలకు కోటి పరిహారం చెల్లించాలి

- ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి
- సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి
- జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు




**సంగారెడ్డి, జూలై 5 (జనం సాక్షి) :** పాశమైలారం ప్రాంతంలోని సిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలనీ, తక్షణం మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం చెల్లించే చర్యలు తీసుకోవాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు, రూ.50 లక్షల చెల్లించాలని కోరుతూ, సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సూపరిండెంట్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పరిశ్రమల్లో సౌకర్యాలపై తనిఖీలు నిర్వహించని అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యాజమాన్యాన్ని ఇప్పటివరకు అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రమాదంలో శాశ్వత వైకల్యం కల్గిన వారికి రూ.50 లక్షలు.. గాయపడ్డ వారికి రూ. 10లక్షల పరిహారం చెల్లించాలని అన్నారు. చికిత్స పొందుతూన్న కార్మికుల్లో కూడా ఇంకా అనేకమంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు, కార్మికుల మృత్యువాతలు పడుతున్న ప్రభుత్వ అధికారులు కానీ, పరిశ్రమల యజమాన్యాలు కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఘటనలు జరిగితేనే అధికారుల పర్యటనలు చేసి తర్వాత గాలికి వదిలేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో కంపెనీ యాజమాన్యాలు లాభాలే తప్పా కార్మికుల భద్రత పట్టడం లేదన్నారు. కార్మిక కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా నడుస్తున్న కంపెనీలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. లాభార్జనే ధ్యేయంగా వీళ్ల తీరు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, విద్యాసాగర్, కృష్ణ, నాయకులు పాండురంగారెడ్డి, నర్సింహారెడ్డి, బాగారెడ్డి, నాగభూషణం, బాలరాజు, విఠల్, లక్ష్మారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

# తండాకు దారి కోసం రోడ్డుపై ధర్నా



**నారాయణఖేడ్, జూలై 5 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ మండలం హంగీర్గ కె గ్రామం వద్ద రోడ్డుపై శమ్యానాయక్ తాండవాసులు శనివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. హంగీర్గ కే గ్రామానికి చెందిన బాపు వైజానాథ్, బాపు బండేప్ప, బాపు ప్రభు గోండ లు కలిసి శ్యామ నాయక్ రోడ్డును నాలుగు సంవత్సరాల క్రితం జెసిబి సాయంతో రోడ్డును ధ్వంసం చేశారు. అప్పటినుంచి తండావాసుల కు రోడ్డు లేకపోవడంతో పంట పొలంలో నుంచి నడుస్తున్నామని తండావాసులు వాపోయారు. తండాలో 30 కుటుంబాలు ఉన్నాయని, వంద సంవత్సరాల నుంచి ఇదే రోడ్డు నుంచి నడుస్తున్నామని ఇప్పుడు మా రోడ్డు ను ధ్వంసం చేయడం ఏమిటని, పంట పొలం నుంచి నడవలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. సర్వేనెంబర్ 104,105 పంట భూమిలో ఉన్నదంటూ రోడ్డును ధ్వంసం చేస్తున్నామని అంటున్నారని తెలిపారు. రెండు గంటల పాటు రోడ్డుపై ధర్నా రాస్తారోకో చేయడంతో సంఘటన స్థలానికి స్థానిక ఎమ్మార్వో సెమీనా బేగం, ఎస్సై విద్య చరణ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్మార్వో మాట్లాడుతూ త్వరలోనే ఇదే రూట్ లో రోడ్డును వేస్తామని హామీ ఇచ్చారు. దీంతో తాండవాసులు ధర్నా విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మనోహర్ పండరి ,రాజు, విట్టల్ నాయక్, గణపతి రమేష్ తోపాటు తాండవాసులు ధర్నాలో పాల్గొన్నారు.

# మెట్టు బాలకృష్ణారెడ్డి మరిన్ని పదవులు అలంకరించాలి



**తూప్రాన్, జూలై 5 (జనం సాక్షి) :** తూప్రాన్ పి ఎస్ ఎస్ చైర్మన్ గట్టు బాలకృష్ణ రెడ్డి వందేళ్లు తెల్లగా ఉండాలని మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని దేవుని కోరుకుంటున్నాను రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. ఉమ్మడి తూప్రాన్ సహకార సంఘం చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం తూప్రాన్, మనోహరాబాద్ మండలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ వర్కింగ్ పురం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్, భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, భగవాన్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి,వెంకట్ రెడ్డి లు పాల్గొని బాలకృష్ణ రెడ్డి గజమాల తో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు



**కొండాపూర్, జూలై 5 (జనం సాక్షి) :** జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు పిలుపునిచ్చారు. శనివారం కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి శివారులో గల యుబి గోల్కొండ పరిశ్రమ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ...కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి ఒక శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు లాభం చేయడానికి ఈ కోడ్స్ తెచ్చారని అన్నారు. కార్మిక వర్గానికి యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. కార్మిక వ్యతిరేక ఈ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, రాందాస్,పాండు,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి
- రెసిడెన్షియల్ బాలికల పాఠశాల తనిఖీ
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 5 (జనం సాక్షి) :** సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, వసతి గృహంలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు,అవసరాలు,అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలు పరిశీలించిన అదనపు కలెక్టర్



**మెదక్, జూలై 5 (జనం సాక్షి) :** రామాయంపేట సాంఘిక సంక్షేమం డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలనుఅదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ సంక్షేమ గురుకులాను సందర్శించి.. అక్కడి మౌలిక వసతులపై అదనపు కలెక్టర్ఆరా తీశారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో రికార్డులు , మెనూని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఉన్నతమైన విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.

## గురుకులాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత

- కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం, జూలై 5 (జనం సాక్షి) :** ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు.విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

## అల్లాదుర్గం కేజీబివి ఆకస్మిక తనిఖీ



**అల్లాదుర్గం, జూలై 5 (జనంసాక్షి) :** విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధ్ఙిరి కరుణాకర్ అన్నారు. శనివారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలోని వంట గది కూరగాయలు. వంటసమాగ్రి భద్రపరిచే గదులను ఆయన పరిశీలించారు. నిర్వహణ గురించి అద్యాపకురాలు స్పెషల్ ఆపిసర్ కు వివరించారు. మరుగుదొడ్లు, పాఠశాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడివో చంద్ర శేఖర్,ఎంపిఓ లింగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవ వేడుకలు



**రేగోడు, జూలై 5 (జనంసాక్షి) :** రేగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం నాడు పీఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంఘం దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నెల మొదటి శనివారం రోజు సహకార సంఘం ఉద్యమం ఆశయాలు లక్ష్యల గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటామ, అదేవిధం గా సహకార సంఘాల ఏర్పాటుతో రైతులకు రుణ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. గ్రామ మండల స్థాయిలో సంఘాల ఏర్పాటుతో వాటి పరిధిలోని బ్యాంకుల ద్వారా రుణాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సంగయ్య,సీఈవో అఫీజోద్దీన్, సిబ్బంది ప్రసాద్, హనుమంతు శేఖర్ తదితరులున్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అందించాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య

**జడ్చర్ల, జూలై 5 (జనం సాక్షి) :** ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులు అందరికీ కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ కార్మికులు ఏండ్ల తరబడి పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయటానికి పూనుకుందని, కార్మికులు వారికి కనీస వేతనం అడగకుండా, అమలు చేయకుండా చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తుందని, కేంద్ర ప్రభుత్వ ప్రజా,



కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మారుస్తూ, 8 గంటలు ఉన్న పని సమయాన్ని పది గంటలుగా మారుస్తూ చట్టం చేశారని మార్చిన చట్టాలకు వ్యతిరేకంగా 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. అలాగే జడ్చర్ల మున్సిపాలిటీలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, 2012 - 25 వరకు మున్సిపల్ కార్మికులు పనిచేస్తూ మృతి చెందిన 46 కార్మికుల కుటుంబాలకు ఈపీఎఫ్ నుండి రావలసిన బెనిఫిట్స్ రావడంలేదని, యొక్క సమస్య కోసం రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దృష్టికి, ఈపీఎఫ్ఓ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీలకు విజ్ఞప్తి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా సమస్య పరిష్కారం చేయకపోతే కార్మికులు విధులను బహిష్కరించి యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 23న వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ సిడిఎంఎ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహేష్, కృష్ణ, శంకర్, యాదమ్మ, రాజు, కేశవులు, శివలీల, శ్యామల, విద్యాసాగర్, పాండు, శ్రీను, ఇందిరమ్మ, లక్ష్మమ్మ, సహదేవ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలి

- పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద



**మక్తల్, జూలై 5 (జనంసాక్షి) :** సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద కోరారు. శనివారం మక్తల్ మండల కేంద్రంలోని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మండల అభివృద్ధి అధికారి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధుల నేపథ్యంలో వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాల కారణంగా సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం శుభ్రంగా ఉంచాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, చికెన్ గున్యాలతో పాటు అంటూ వ్యాధులు కూడా వస్తుంటాయి. వీటిని నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి, మండల కమిటీ సభ్యులు విజయలక్ష్మి, పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పన్నులు, పాఠశాలకు కుర్చీల వితరణ



**మక్తల్, జూలై 5 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణంలోని శిశు మందిర్ విద్యాలయానికి ప్రముఖ వ్యాపారవేత్త, వట్టం రవి కన్వెన్షన్ హల్ అధినేత వట్టం రతన్ కుమార్ గుప్తా తన 46వ జన్మదినం సందర్భంగా కుర్చీలు, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. తొలుత వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని, ఆ తర్వాత తాను చదువుకున్న శిశు మందిర్ విద్యాలయంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శిశుమందిర్ సిబ్బంది, వాసవీ, వనితా క్లబ్ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వట్టం పుష్పవతి, వట్టం అనూష, వట్టం నిక్షయ, అంజయ్య ఆచారి, వెంకటేష్ ఆచారి, ప్రతాప్ రెడ్డి, బి.రవీందర్, మనసాని నాగరాజ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మనసాని సరళ, సెక్రటరీ లంకాల సుజాత, ప్రసన్న, శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం లేని కార్మికులతో పని చేయించడం వలనే ప్రమాదం

- కాలం చెల్లిన రియాక్టర్లు ప్రమాదానికి కారణం
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- గల్లంతైన11 మృతుల కుటుంబాలకు 5 వేల చొప్పున సాయం

**పటాన్‌చెరు, జూలై 5 (జనం సాక్షి) :** సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో నైపుణ్యం లేనీ కార్మికులతో పని చేయించడం, మరియు కాలం చెల్లిన రియాక్టర్లు పరికరాలు వాడడమే ప్రమాదానికి కారణమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అన్నారు. శనివారం నాడు పాషా మైలారం పారిశ్రామిక ప్రాంతంలోని ఐలా భవన్ వద్ద సిగాచి పరిశ్రమ బాధిత, మృతుల కార్మికుల కుటుంబాలను ఆయన కలిసి వరామర్శించారు. వారి కుటుంబాలకు సంగారెడ్డి జిల్లా సిఐటియు అనుబంధ యూనియన్లు తరపున ఆర్థిక సహాయం అందజేసి మేమున్నామంటూ భరోసా కల్పించారు.సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు ఆనవాళ్లు లభించకుండా గల్లంతైన 11 మంది కార్మికుల కుటుంబాలకు సంబంధించిన వారు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు వివిధ అనుబంధ సంఘాల సహకారంతో కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. శాండ్విక్ పరిశ్రమ నుంచి 20000, తోషిబా పరిశ్రమ యూనియన్ నుండి 15,000,



సిబిఎల్ పరిశ్రమ యూనియన్ నుంచి 10000, కిర్బీ పరిశ్రమ యూనియన్ నుంచి 10000 వేల చొప్పున మొత్తం 55 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కార్మికుల కుటుంబాల సభ్యులకు అందించడం జరిగిందన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 50 మంది వరకు మరణించడం చాలా విశాధాకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, బాగారెడ్డి తోషిబా యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంత్ రావు,యూనియన్ల నాయకులు మనోహర్, ప్రసన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఏఎస్పై ఆంజనేయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి)** వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్పై ఆంజనేయులు తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం నారా యణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారా యణపేట పోలీసులు ముమ్మ రంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పై ఆంజనేయులు మాట్లా డుతూ ప్రజల ప్రాణ రక్షనే మాకు ముఖ్య లక్ష్యం అని రోడ్డు ప్రమాదాలు నివారించేం దుకు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను గౌరవిస్తూ పాటించాల్సిన అవసరం ఉందని వాహన దారులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు ప్రతి ఒక్కరు హెల్మె ట్ తప్పకుండా ఉపయోగించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచిం చారు. అలాగే మద్యం సేవిం చి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహ నాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడప రాదని తెలిపారు. వాహనదా రులు రోడ్డు భద్రత నియమా లు పాటించి ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించగలమని పోలీస్ శాఖ అవిశ్వాసం వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. ఈ సూచన లు ప్రతి ఒక్కరు పాటించడం ద్వారా మన జీవితాలను ఇతరుల ప్రాణాలను కాపాడ గలమని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని తెలి పారు. యువకులు డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి అలవాటు వల్ల అవి వ్యసనంగా మారే అవకాశం ఉంటుందని, కావున వాటిని ఆదిలోనే తుంచి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదా రులు నారాయణపేట పోలీ సులు సంతోష్, సురేష్, సుధాకర్, తది తరులు పాల్గొన్నారు.



## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

### ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు జిల్లా అధ్యక్షులు జగన్

**జడ్చర్ల, జులై 5 (జనం సాక్షి):** మండల పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ కోరారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు ఆధ్వర్యంలో శనివారం జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ అధికారిని సరోజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్లాస్టిక్ కవర్లతో ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, గంగాపూర్ గ్రామంలో 9, 10 వార్డులలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, మంచినీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నరసింహ, రామచంద్రయ్య, యాదయ్య, సాయిలు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొట్టం గొట్ట ప్రదేశాన్ని బౌద్ధ పర్యాటక క్షేత్రంగా ప్రకటించాలి

### బీదర్ ఎంపీకి మాల మహానాడు వినతి



**న్యాల్ కల్, జులై 5, (జనం సాక్షి) :** తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, మొగుడం పల్లి మండలం, గొట్టం గొట్ట ప్రదేశాన్ని బౌద్ధ పర్యాటక క్షేత్రంగా ప్రకటించాలని మాల మహానాడు ప్రతినిధులు విన్నవించారు. మాల మహానాడు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఆకాష్, జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన ధనరాజ్ లు శనివారం బీదర్ ఎంపీ సాగర్ ఈశ్వర్ ఖండ్రెకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన గొట్టం గొట్ట ప్రదేశాన్ని శతాబ్దాల క్రితం బౌద్ధ గురువులు పర్యటించారని, పురావస్తు శాస్త్ర పరిశోధనలు వెల్లడి కావించబడిందని, గౌతమ బుద్ధిష్టులు గొట్టం గొట్ట ప్రదేశాన్ని పర్యటించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గొట్టం గొట్ట ప్రదేశాన్ని బౌద్ధ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని విన్నవించారు.

## బాసర ఐఐటికి కోటకొండ బాలిక ఎంపిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి) :** బాసర ఐఐటికి నారాయణపేట మండలం కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాహితీ ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 7,8,9 తేదీల్లో యూనివర్సిటీ క్యాంపస్ లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. సాహితీ ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

## మొహరం పండుగ సందర్భంగా మహిళలను హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### సిఐటియు డిమాండ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఆసరా చేసుకొని మొహరం పండుగ సందర్భంగా కొన్నీ మసీదుల దగ్గర షర్నాకోల తీసుకొని మహిళలపై హింసకు పాల్పడడం, వారిని చితక బాదడం తప్పించుకోని పోయే ప్రయత్నం చేసిన పట్టుకొని విపరీతంగా కొట్టడం సంఘటనలు నారాయణపేట జిల్లాలో జరుగుతున్నాయని మహిళాలను హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళాలపై హింసను ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మద్దూరు మండల కేంద్రంలోని ఓ మసీదు దగ్గర అలై గుంత దగ్గర మహిళను విపరీతంగా కొట్టడం ఆమె దెబ్బలకు తాలలేక తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన వదలకుండా మహిలను కొట్టే వీడియో సామాజిక మాధ్యమంలో చెక్కరులు కొడుతున్న వీడియో చూస్తుంటే ఎంతో బాధ అనిపిస్తుంది అన్నారు. జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## పీర్ల పండుగలో విషాదం



**నాగల్గిద్ద జులై 5 (జనం సాక్షి) :** నాగల్ గిద్ద మండలం కార ముంగి గ్రామంలో శనివారం విషాదం నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లాల్ సాహెబ్ పీర్ల పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపులో పాల్గొన్న మల్లప్ప (47) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మల్లప్పకు భార్య జగదేవి, ఇద్దరు కుమారులు రాహుల్, కృష్ణ, ఒక కుమార్తె అంబిక ఉన్నారు. రోజు కూలి పని చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. పీర్ల ఊరేగింపులో మల్లప్ప ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## జూనో సిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు ఉచితంగా రెబిస్ టీకాలు

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 5(జనంసాక్షి):** పశు వైద్యశాలలో పెంపుడు జంతువులు కుక్కలకు మరియు పిల్లులకు ఉచితంగా రెబిస్ టికా కార్యక్రమము. ఆదివారం రోజున జూనో సిస్ డే సందర్భంగా జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ నాగర్ కర్నూల్ నందు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పెంపుడు కుక్కలకు మరియు పిల్లులకు ఉచితంగా రెబిస్ వ్యాక్సినేషన్ చేయబడును కావున అందరూ పెంపుడు యజమానులు వారి పెంపుడు జంతువులకు వాక్సినేషన్ చేయుచుకోగలరు. రాబిస్ లక్షణాలు అభివృద్ధి చెందిన తర్వాత, జంతువులు మరియు మానవులలో ఇది దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం. రాబిస్ టీకా ద్వారా పూర్తిగా నివారించబడుతుంది. ఈ సాదావకాశాన్ని పెట్ లవర్స్ అందరూ తప్పకుండా సద్వినియోగి0చుకోవలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి బి. జ్ఞాన శేఖర్ తెలిపారు

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వీరశైవ లింగాయత్‌ల పరామర్శ



**సంగారెడ్డి, జులై 05( జనం సాక్షి) :** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆస్పత్రిలో చికిత్స పొందడం తో శనివారం వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు ఎంపీని కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం ఈనెల 6 ఆదివారం కంది మండలంలోని కాశీపూర్ శివారులో వీరశైవ లింగాయత్ భవన నిర్మాణ భూమి పూజ ఉన్నందున ఎంపీ రఘునందన్ రావుకు ఆహ్వానం పలికారు. ఎంపీ ని కలిసిన వారిలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు , కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ నాగరాజు, అంతప్ప గూడెం శివకుమార్, నగేష్ పాటిల్, పట్లోల అశోక్, యువజన అధ్యక్షులు బుగనగారి మల్లికార్జున్, నవీన్ రామోజీ, మహిళ అధ్యక్షురాలు పట్లొల్ల అరుణ , కార్యదర్శి గొర్రెగట్టు శారద ఉన్నారు.

## కోమటికుంట, దత్తారం గ్రామాల్లో పీర్ల పండుగ సంబరాలు




**లింగాల జులై 5 (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో పీర్లు పండగ ఘనంగా జరుపుకుంటున్నారు, ఉదయం నాలుగు గంటల కు భక్తిశ్రద్ధలతో మజీద్ కి చేరుకొని పీర్లని ఎత్తుకొని నిప్పుల గుండం (అలై) నడుచుకుంటూ వెళ్లి మొక్కిన కోరికలు తీర్చాలంటూ భక్తిని చూపారు, అదేవిధంగా కోమటికుంట గ్రామం దత్తారం గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా పీర్లు అలై బలై తీసుకుంటూ ఎంతో భక్తిశ్రద్ధలతో కులమత బేధం లేకుండా మహిళలు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున మసీదు వద్దకు చేరుకొని దూల దూల కాసిమా దుమ్ము లేపరా కాసింమా అంటూ తప్పెట్ల దరువులతో గ్రామస్తులు యువకులు ఉత్సాహంతో ఆటలాడారు .పీర్ల పండుగ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు ఒక చోటకు చేరుకొని ప్రతి ఒక్కరు అలై బలై తీసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రేరణ విద్యార్థులు



**జడ్చర్ల, జులై 5 (జనం సాక్షి):** ఈనెల 6, 7 తేదీలలో వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు పట్టణానికి చెందిన ప్రేరణ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు 6వ తరగతికి చెందిన విష్ణుప్రియ, మహా, 5వ తరగతికి చెందిన కార్తికలు లాంగ్ జంప్, బ్రాడ్ జంప్, రన్నింగ్ లలో అండర్ -10 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్ అమరావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో పథకాలను సాధించి, జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులు బాలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.